COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 1 సెప్టెంబర్, 2021.

## ప్రజలపై విద్యుత్ భారాలు వేయవద్దు

ట్రూ అప్ ఛార్జీల పేరిట రాష్ట్ర ప్రజలపై రూ. 3,669 కోట్ల విద్యుత్ భారం వేయడం దారుణం. కరోనా విపత్తు, ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న ప్రజలపై అదనంగా భారం వేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటి ఖండిస్తున్నది. 2014-15 నుండి 2018-19 వరకు ఐదేళ్ల వినియోగానికి సంబంధించి సుమారు ఎనిమిదేళ్లు గడిచాక ప్రజలపై ఇప్పుడు చార్జీల వడ్డన సమంజసం కాదు.

ట్రూ అప్ చార్జీ ఇప్పటి నుండి వచ్చే ఏడాది మార్చి వరకు ప్రతి నెల యూనిట్‌కు రూ. 1.27 వరకు విధించారు. అంటే నెలకు 50 యూనిట్లలోపు వాడే పేద గృహ వినియోగదారు ఇప్పుడు చెల్లించే యూనిట్ చార్జీ రూ. 1.45 కి సుమారు సమానం. కాబట్టి ట్రూ అప్ చార్జీలతో నిరుపేదలకు కరెంటు చార్జీ రెట్టింపు అవుతుంది. నెలకు వంద యూనిట్లు వాడేవారు (ఇప్పుడు చెల్లిస్తున్నది యూనిట్‌కు రూ. 2.60) అదనంగా దాదాపు 50 శాతం చెల్లించాల్సి వస్తుంది. ఆ విధంగానే నెలకు 50 యూనిట్లు వాడే చిరువ్యాపారులకు (ప్రస్తుతం యూనిట్‌కు రూ. 2.65) కూడా 50 శాతం అదనంగా పడుతుంది.

2014-15 నుండి 2017-18 వరకు ట్రూ అప్ చార్జీలపై తగు నిర్ణయం తీసుకోవలసిన గత ప్రభుత్వం ఆ పని చేయలేదు. అలాగే, ఆ తరువాత అధికారానికి వచ్చిన ఇప్పటి సర్కారు కూడా ఈ రెండేళ్లలో ట్రూ అప్ చార్జీల ప్రతిపాదనలపై ఫలప్రదమైన ప్రయత్నం చేయలేదు. కాబట్టి టిడిపి లేదా వైసిపి ప్రభుత్వాల పాలనా వైఫల్యానికి రాష్ట్ర ప్రజలు మూల్యం చెల్లించాలనడం అన్యాయం. అలాగే 2014-15 నుండి 2018-19 వరకు డిస్కాములకు వచ్చిన రూ. 19,264 కోట్ల నష్టానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలే కారణం.

వ్యవసాయ విద్యుత్ మాదిరిగా అందరు గృహ వినియోగదారులు 200 యూనిట్లు లోపు వాడే చిరు వ్యాపారులు చెల్లించాల్సిన ట్రూ అప్ చార్జీలను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తున్నది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి